ఆలయాల్లో కార్తీక పూజలు


నార్కట్‌పల్లి : చెర్వుగట్టు ఆలయ ఆవరణలో సత్యనారాయణ స్వామి వ్రతాలు


నార్కట్‌పల్లి : చెర్వుగట్టు ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఆలయాల్లో సోమవారం భక్తులు కార్తీక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మొదటి సోమవారం శివుడికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులతో శైవ ఆలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది.

కలెక్టర్ ప్రత్యేక పూజలు..

కలెక్టర్ ఇలా త్రిపాఠీ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి పానగల్లు ఛాయా సోమేశ్వరాలయాన్ని సందర్శించారు. అనంతరం శివుడికి అభిషేకం చేశారు. ఆలయాన్ని పరిశీలించి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఆలయ అర్చకుడు ఉదయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో కార్తీక మాసం పూజలు

నార్కట్‌పల్లి : కార్తీక మాసంలో మొదటి సోమవారం సందర్భంగా చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తజనం పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు ఆలయానికి ఉదయాన్నే వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులు అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ రాములునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు ఆశీర్వచనం చేయగా.. రాములునాయక్‌ను ఈఓ నవీన్‌కుమార్ సన్మానించారు. అనంతరం కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సీనియర్ అసిస్టెంట్‌లు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, వంశీ, అర్చకులు శ్రీకాంత్, సురేష్, సతీష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : పూజలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ రాములునాయక్


పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో దీపాలు వెలిగించి కోనేరులో వదులుతున్న భక్తులు


పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

క్లుప్తంగా

సీపీఎం నాయకుడి మృతికి సంతాపం

నల్లగొండ టౌన్: సీపీఎం సీనియర్ నాయకుడు కేఎస్.రాజన్ సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో ఆయన స్వగృహంలో మృతి చెందాడు. కేఎస్.రాజన్ మృతికి సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. సీపీఎం కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా నాలుగు దశాబ్దాల పాటు రాజన్ సేవలు అందించారని కొనియాడారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కాస బుచ్చయ్యకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.44 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. మందుల బీరప్ప, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, కుతాటి భిక్షమయ్య, బొడ్డుపల్లి వెంకన్న, మందుల నర్సింహ, వెంకన్న, బొల్లం శ్రీను, మందుల సైదులు, రమేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్: వడ్డెర వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం నిధులను కేటాయించాలని వృత్తి సంఘాల రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా జరిగిన వడ్డెర ఉత్పత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరికుప్పల ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఈ.శ్రీనివాస్, గుర్రం రామకృష్ణ, గంజి రామస్వామి, మంజుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా ఇద్దయ్య, వరికుప్పల శ్రీను, ఈశ్వర్‌లను ఎన్నుకున్నారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి

మునుగోడు: సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కార్యవర్గ సభ్యులు బొల్గూరి నర్సింహ, తిరిపారి వెంకటేశ్వర్లు, చలపతి పాల్గొన్నారు.

సీపీఎం కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి

చిట్యాల: సీపీఎం చిట్యాల పట్టణ కార్యదర్శిగా బొబ్బలి సుధాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిగా ఐతరాజు యాదయ్య, కమిటీ సభ్యులుగా జిట్ట సరోజ, అక్కెనపల్లి నాగయ్య, మాదరగోని వెంకన్న, చిర్రబోయిన గట్టయ్య, మేడి సుగుణమ్మ, జిట్ట స్వామి, పాలమాకుల అర్జున్, వీరమళ్ళ చంద్రమౌళి, రమేష్‌లు ఎన్నికయినట్లు పేర్కొన్నారు.

సగర సంఘం జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్

చండూరు : మండల కేంద్రంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో సగర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సగర సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చండూరు మండల పరిధిలోని చామలపల్లి గ్రామానికి చెందిన నెర్లకంటి రవికుమార్ సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా బల్గూరి కరుణాకర్ సాగర్, కోశాధికారిగా కోలుగూరి ప్రవీణ్ సాగర్ ఎన్నికయ్యారు. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్, రాష్ట్ర గౌరవ సలహాదారు ఆంజనేయులు, రూక సత్యనారాయణ, పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ త్రిపాఠీకి ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ వినతి పత్రం అందజేశారు. అల్లంపల్లి కొండన్న, కాసర్ల లింగస్వామి, బాకి తరుణ్, శివతేజ, సింగపంగ వరుణ్ పాల్గొన్నారు.

చిట్యాల: పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూములను దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు సోమవారం నల్లగొండలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, గణేశ్ మాదిగ, బీఎస్పీ గ్రామ అధ్యక్షుడు మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, పొట్లపల్లి మహేష్, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బంజారా నాయకులు

నల్లగొండ టూటౌన్ : నూతన కలెక్టర్ ఇలా త్రిపాఠీని సోమవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కెలావత్ నగేష్‌నాయక్ ఆధ్వర్యంలో బంజారా నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో నెల్లికల్ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కెలావత్ నగేష్‌నాయక్, సాగర్, రాజశేఖర్ ఉన్నారు.

చిత్రపటాలు అందజేత

చిట్యాల: తాళ్లవెల్లెంల గ్రామంలో నవయుగ చైతన్య గ్రంథాలయానికి ఆ గ్రామానికి చెందిన సైనిక్ యూత్ సభ్యులు సోమవారం మహనీయుల చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఉయ్యాల సాయి, ఉపాధ్యక్షుడు బత్తుల అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


కట్టంగూర్: అయిటిపాములలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్: సీసీఐ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో గల శ్రీనాథ్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులకు పత్తిని అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర రూ.7521 పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పెద్ది యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, బెజవాడ సైదులు, అంజన్‌కుమార్, గద్దపాటి దానయ్య, చెరుకు సైదులు, కృష్ణ ఉన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్ విడుదల

నకిరేకల్ : జేవీవీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఈ నెల 7 నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల ప్రచార పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే వీరేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయిలో, 28 జిల్లా స్థాయిలో, వచ్చే నెల 14, 15, 16 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శులు గంగాదరి భద్రయ్య, శంకర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వి.నగేష్, డివిజన్ ప్రతినిధులు కె.శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మునుగోడు: బి వెల్లాంల ఉదయ సముద్రం నీటితో ఎల్లికట్ట చెరువు నిండగానే మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామ చెరువును నింపాలని కోరుతూ ఆ గ్రామ రైతులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని సోమవారం కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. ఎల్లికట్ట చెరువు నిండిన తరువాత అధికారులతో చర్చించి పులిపలుపుల చెరువు నింపేలా ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో దోటి నారాయణ, బొల్గూరి నర్సింహ, గోపగోని పాపయ్యగౌడ్, మహేష్, బాలరాజు, ఈర్ల కోటిలింగం, మహేష్, దయాకర్‌రెడ్డి, వెంకన్న ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి

● ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కట్టంగూర్ : ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని దుగినవెల్లి, కట్టంగూర్, అయిటిపాముల హైస్కూళ్లతోపాటు, మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవాలన్నారు. మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, మండల ప్రధాన కార్యదర్శి దేశపాక కృష్ణ, పుట్ట రాములు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అంజయ్య, వెంకటరమణ, భద్రినారాయణ, నీలాంబరి, వెంకటేశ్వర్లు, దుర్గ, జయమ్మ ఉన్నారు.


తిప్పర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

యూటీఎఫ్‌తోనే సమస్యల పరిష్కారం

తిప్పర్తి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం టీఎస్‌యూటీఎఫ్‌తోనే సాధ్యమవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఓటు నమోదులో భాగంగా తిప్పర్తి మండలంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, సురేందర్‌రెడ్డి, వరలక్ష్మి, వీరాచారి, ఖైరొద్దీన్, ఆదిమూలం శ్రీనివాస్, రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పట్టించుకోని మంత్రులు

● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులను పట్టించుకోవడం లేదని, కనీసం సమీక్ష సమావేశం నిర్వహించకుండా ప్రభుత్వంపై గొప్పలు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని, రైతులు ఆ ధాన్యాన్ని మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, దోసపాటి శ్రీధర్, యానాల అశోక్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఉపేందర్, పర్రెపాటి యాదగిరి, సతీష్, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

తహసీల్దార్‌కు వినతి

మునుగోడు: మండలంలోని కోతులారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫౌల్ట్రీఫాం పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామానికి చెందిన అఖిలపక్ష పార్టీల నాయకులు సోమవారం తహసీల్దార్ ఎం.నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి అతి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఫౌల్ట్రీ ఫామ్‌తో కాలుష్య సమస్య తలెత్తుతుందని వివరించారు. ప్రజలు రోగాల బారిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో బంగారు రవి, ఏ.అంజయ్య, కె.బాలరాజు, జే.యాదయ్య, ఉపేందర్, నర్సింహ, బి.రవిగౌడ్, కె.సంగయ్య, కె.యాదగిరి, జే.భిక్షం, గణేశ్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

నకిరేకల్ : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో హైదరాబాద్ పోరుబాటకు వెళ్లనున్న మాజీ సర్పంచ్‌లను నకిరేకల్ పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయినవారిలో మంగళపల్లి, గోరెంకలపల్లి, మండలాపురం మాజీ సర్పంచులు ప్రగడపు నవీన్‌రావు, చెట్టిపల్లి జానయ్య, గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య తదితరులు ఉన్నారు.

తిప్పర్తి : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్‌కు వెళ్లనున్న తిప్పర్తి మండలంలోని మాజీ సర్పంచ్‌లను సోమవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో మాజీ సర్పంచ్‌లు బత్తిని పురుషోత్తం, మైనం నాగయ్య, రాజు తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు సోమవారం చలో హైదరాబాదు కార్యక్రమం చేపట్టారు. పోలీసులు ముందస్తుగానే మండలంలోని మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో బోడ యాదగిరి, దుర్గమ్మ, పసుల సైదులు ఉన్నారు.

మర్రిగూడ : పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లు నల్లా యాదయ్య, నర్సమ్మమాధవరెడ్డిలను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

కనగల్: చలో హైదరాబాద్‌కు వెళుతున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి కనగల్ స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయిన వారిలో కృష్ణయ్య, యాదయ్య, పార్వతమ్మ, జానయ్య, కళావతి భాస్కర్‌రెడ్డి, రాము,సతీష్, చనగోని అంజమ్మ, యాదమ్మ, మారయ్య, కర్ణశ్రీ, రవీందర్‌లు ఉన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ అన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ చింతమల్ల చలపతి, ఎంఈఓ అంబటి అంజయ్య, డీటీ సుకన్య, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఏఎస్ఓ శ్రీనివాస్, ట్రైనర్ సట్టు గోపి ఉన్నారు.

కేతేపల్లి: సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం కేతేపల్లిలోని రైతు వేదిక భవనంలో ఇంటింటి కుటుంబ సర్వేపై మండల స్థాయిలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఏఓ బి.పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కేతేపల్లి : మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్‌లకు నిర్వహించాలనే శిక్షణలో ఆయన మాట్లాడారు. మండల గణాంక అధికారి మల్లికార్జున్, ఎంపీడీఓ ఉమేష్, ఎంఈఓ నరసింహ, ఎంపీఓ సుధాకర్, ఆర్ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలని ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన ఎన్యూమరేటర్ల శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు

తిప్పర్తి : కుల గణన చేసేటప్పుడు అన్ని కాలమ్‌లను పారదర్శకంగా నింపాలని మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో కుల గణనపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, సూపరింటెండెంట్ అల్తాఫ్, ఏఈ శ్రీనివాస్, శిక్షకులు ఏఎస్ఓ శ్రీనివాస్, ఎంపీఓ జానయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్ష

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 నెలల ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులందరికీ దుస్తులు, చెప్పులు, నూనె, టవల్స్, రెయిన్ కోట్లు ఇవ్వకుండా రెండు సంవత్సరాల నుంచి జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో అద్దంకి నర్సింహ, సైదాచారి, దండెంపల్లి సత్తయ్య, యూనియన్ కార్యదర్శి పెరిక కృష్ణ, పేర్ల సంజీవ, పందుల లింగయ్య, తీగల ఎల్లమ్మ, సుగుణమ్మ, ఇస్రం పాండు, జాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులు

రైతులను అధికారులు ఇబ్బంది పెట్టొద్దు

● డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి


జిన్నింగ్ మిల్లులోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు : తేమశాతం అధికంగా ఉందనే సాకుతో సీసీఐ అధికారులు పత్తి రైతుల ఇబ్బందులకు గురిచేయొద్దని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మునుగోడులోని ఓ జిన్నింగ్ మిల్లులోని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి నుంచి అదనపు కలెక్టర్, సీసీఐ అధికారులకు ఫోన్‌చేసి తేమ శాతంలో కొంత సడలింపు ఇచ్చి పత్తి కొనుగోలు చేయాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం.నరేందర్, మార్కెట్ కార్యదర్శి కె.రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు లింగయ్యయాదవ్, జాల వెంకన్నయాదవ్, తాటికొండ సైదులు, పాలకూరి యాదయ్యగౌడ్, సాగర్ల లింగస్వామి, భాస్కర్ ఉన్నారు.

సీసీఐ కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించండి

మునుగోడు: జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటుచేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన పత్తి నిబంధనల ప్రకారం తేమశాతం ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి సూచించారు. సోమవారం మునుగోడు మండలంలోని మూడు జిన్నింగ్ మిల్లులను ఆమె పరిశీలించి అక్కడికి రైతులు తీసుకొచ్చిన పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులు తమ పత్తిని ఆరబెట్టుకుని 8 నుంచి 12 శాతం లోపు తేమ ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అనంతరం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.నరేందర్, సీసీఐ ఇన్‌చార్జ్ నీమ్‌జే, మార్కెట్ కార్యదర్శి రవి, ఆర్ఐ రామచంద్రయ్య, రైతులు, పత్తి మిల్లు యజమానులు పాల్గొన్నారు.


మునుగోడులోని పత్తి మిల్లులో పత్తిని పరిశీలిస్తున్న చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి

వీఓఏలకు కనీస వేతనం అందించాలి

నల్లగొండ రూరల్: ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ మండల సమాఖ్య కార్యాలయం వద్ద వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 11, 12న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే 48 గంటల దీక్షలో వీఓఏలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగ, సత్యనారాయణ, సువర్ణ, సంధ్య, సంతోష, కృష్ణవేణి, పద్మ, కవిత, మంగ, కళ్యాణి, రాఘవచారి, అలివేలు,శైలజ, రాజేశ్వరి పాల్గొన్నారు.

మర్రిగూడ : ఐకేపీ వీఓఏలకు కనీసం వేతనం రూ.26వేలు అందించాలని సీఐయూటీ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏపీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఏపీఎం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. గంట మంజుల, పద్మ, అయితగోని సరిత, మహేష్, భారతమ్మ, యాదమ్మ, రాములు, విజయమ్మ పాల్గొన్నారు.


నల్లగొండ రూరల్ : ఆందోళన చేస్తున్న నల్లగొండ మండలంలోని వీఓఏలు

'సాక్షి' స్పెల్ బీ పరీక్షకు విశేష స్పందన


నార్కట్‌పల్లిలోని శ్రీ విద్యాపీఠ్ స్కూల్‌లో సాక్షి స్పెల్ బీ ప్రిలిమినరీ రౌండ్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నార్కట్‌పల్లి : సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాక్షి స్పెల్ బీ ప్రిలిమినరీ రౌండ్ పరీక్ష సోమవారం స్థానిక శ్రీ విద్యాపీఠ్ స్కూల్‌లో నిర్వహించారు. 400 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నట్లు పాఠశాల డైరెక్టర్ జయపాల్, ప్రిన్సిపాల్ సుస్మిత తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నల్లగొండ: ప్రతి పౌరుడూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎఫ్‌సీఐ ఏజీఎం రాఘవేంద్రసింగ్ అన్నారు. సోమవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఎఫ్‌సీఐ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించే లక్ష్యంతో, భారత ప్రభుత్వం, భారత ఆహార సంస్థ వివిధ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కెఎన్‌కె.ప్రసాద్, రఘుపతి, శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రాజు, సిబ్బంది డా.సునీత, సమత, సమన్వయ కర్తలు సతీష్‌రెడ్డి, అశ్విని, సునంద పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎఫ్‌సీఐ ఏజీఎం రాఘవేంద్రసింగ్

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

సాక్షి ఎఫెక్ట్..

శాలిగౌరారం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం ధాన్యం కొనుగోళ్లు వేగంగా కొనసాగాయి. సోమవారం 'సాక్షి'దినపత్రికలో 'కదలని లారీలు.. ఒడవని ధాన్యం'అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని సివిల్‌సప్లయ్ అధికారులను ఆదేశించారు. దీంతో తహసీల్దార్ యాదగిరి, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి వ్యవసాయ మార్కెట్‌యార్డును సందర్శించారు. 25 ధాన్యం లోడు లారీలను మిల్ ట్యాగింగ్ జరిగిన రైస్‌మిల్లులకు పంపించారు. సుమారు 2 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి కూడా చేశారు.

రోడ్డుకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

తిప్పర్తి : ఇండ్లూర్–చందనపల్లి రోడ్డు పనులకు రెండుమార్లు శంకుస్థాపన చేసినప్పటికీ ఇంకా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఈ నెల 3న సాక్షి దినపత్రికలో శంకుస్థాపనలకే పరిమితమా అనే కథనం ప్రచురితమైంది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే ఇండ్లూర్–చందనపల్లి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సత్యనారాయణ మాట్లాడుతూ ఇండ్లూర్–చందనపల్లి రోడ్డుపై గుంతలు పూడ్చామని తెలిపారు. సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు రూ.26.5 కోట్ల వ్యయంతో పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

ఎంజీయూ విద్యార్థి ప్రతిభ

నల్లగొండ రూరల్: ఎంజీయూలో తెలుగు విభాగానికి చెందిన విద్యార్థి వేముల శేఖర్ ఇటీవల నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. శేఖర్‌ను సోమవారం ఎంజీయూ తెలుగు విభాగం ప్రిన్సిపాల్ అరుణప్రియ, డీన్ అంజిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు. నాగర్‌కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేఖర్ ఎంజీయూలో పీజీ తెలుగు పూర్తి చేశాడు. గురుకుల టీజీటీ, పీజీటీ, డీఎస్సీ తెలుగు పండిట్, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించాడు.